# 5. సమాసాలు

1. భాషను బట్టి సమాసాలను ఎలా విభజించవచ్చు?

ఎ) సాంస్కృతికము బి) అచ్ఛికము సి) మిశ్రము డి) ఇవన్నీ

2. ఉత్తరపదము అర్థము ప్రధానముగా గల సమాసమేది?

ఎ) బహుప్రీహి బి) తత్పురుషము సి) అవ్యయీభావము డి) ద్వంద్వము

3. లోపించిన విభక్తి ప్రత్యయమును చేర్చి చెప్పడాన్ని ఏమంటారు?

ఎ) సమాసము బి) కర్మథారయము సి) విగ్రహ వాక్యం డి) అవ్యయం

4. 'నడిరేయి' అనేది ఏ తత్పురుష సమాసం

ఎ) ప్రథమా బి) ద్వితీయా సి) తృతీయా డి) పంచమీ

5. 'పినాక పాణి' ఈ సమాసానికి ఉదాహరణ

ఎ) ద్వంద్వము బి) ద్వితీయాతత్పురుష సి) బహుప్రీహి డి) రూపకము

6. 'చక్రధరుడు' ఈ సమాస పదానికి విగ్రహ వాక్యం ఏది?

ఎ) చక్రమును ధరించినవాడు బి) చక్రమును పాణియందు కలవాడు

సి) చక్రము వంటి ధరుడు డి) చక్రము ధరుడు

7. అర్థవంతములైన పదములు ఏక పదమగుటను ఏమందురు?

ఎ) సమాసము బి) విగ్రహ వాక్యం సి) మొదటిరెండు డి) అవ్యయం

8. 'రాజోత్తముడు' ఏ సమాసం

ఎ) విశేషణ పూర్వపద కర్మధారయం బి) విశేషణ ఉత్తర పద కర్మధారయం

సి) అవధారణా పూర్వపద కర్మధారయా డి) ఉపమాన ఉత్తర పద కర్మధారయం

9. 'వ్యధికరణ సమాసం' అని ఏ సమాసానికి పేరు?

ఎ) ద్వంద్వ బి) ద్విగు సి) కర్మధారయం డి) తత్పురుష

10. 'విద్యాధికుడు' సమాస పదానికి విగ్రహ వాక్యం

ఎ) విద్యయును, అధికుడును బి) విద్య చేత అధికుడు

సి) విద్య అధికుడు డి) విద్య కంటె అధికుడు

11. కింది వాటిలో అవ్యయీభావ సమాసమునకు ఉదాహరణ ఏది?

ఎ) ప్రతిరోజు బి) యథాప్రకారం సి) సపరివారం డి) ఇవన్నీ

12. వ్యతిరేకార్థాన్ని తెలిపే సమాసం?

ఎ) ద్విగు బి) నఞ్తత్పురుషము సి) రూపకము డి) బహుప్రీహి

SAKSHI

13. 'లోకాల సముద్ర తీరం' ఏ సమాసం

ఎ) ద్వంద్వము బి) బహుహ్రీహి సి) రూపకము డి) ద్విగు

14. అన్య పదార్థ ప్రధానమైన సమాసాన్ని ఏమంటారు?

ఎ) బహుహ్రీహి బి) రూపకము సి) ద్వంద్వము డి) అవ్యయీభావము

15. 'సమానాధికరణ సమాసము' అని ఏ సమాసానికి పేరు?

ఎ) తత్పురుషము బి) కర్మధారయము సి) ద్విగు డి) బహుహ్రీహి

16. 'నవ పర్వములు' ఏ సమాసం

ఎ) ఉపమాన పూర్వపద కర్మధారయం బి) అపధారణా పూర్వపద కర్మధారయం

సి) విశేషణ పూర్వపద కర్మధారయం డి) విశేషణ ఉత్తర పద కర్మధారయం

17. కింది వాటిలో చతుర్థీ తత్పురుషకు ఉదాహారణమేది?

ఎ) స్వాతంత్ర్యపోరాటం బి) యూపదారువు

సి) పరోపకారము డి) ఇవన్నీ

18. 'సువర్ణావకాశము' ఇందులో 'సువర్ణము' అనునది.

ఎ) ఉపమానం బి) ఉపమేయం సి) విశేషణం డి) అవ్యయం

19. 'ధీరోదాత్తుడు' ఏ సమాసము

ఎ) విశేషణ పూర్వపద కర్మధారయం బి) విశేషణ ఉభయ పద కర్మధారయం

సి) విశేషణ ఉత్తర పద కర్మధారయం డి) అవధారణా పూర్వ పద కర్మధారయం

20. సంఖ్యావాచకము పూర్వపదముగా ఉంటే అది ఏ సమాసము?

ఎ) ద్వంద్వ బి) రూపక సి) ద్విగు డి) బహుహ్రీహి

21. కింది వాటిలో సప్తమీ తత్పురుషకు ఉదాహారణ కానిది?

ఎ) బిలప్రవేశము బి) భూసురుడు సి) బ్రహ్మవిత్తములు డి) దేశభక్తి

22. 'రెండు విడతలు' ఏ సమాసము?

ఎ) ద్విగు బి) రూపకము సి) ద్వంద్వము డి) బహుహ్రీహి

23. 'దహన క్లేశము' అనేది ఏ తత్పురుష సమాసము

ఎ) చతుర్థీ బి) సప్తమీ సి) ద్వితీయా డి) పంచమీ

24. ఉభయ పదార్థ ప్రధానమైన సమాసాన్ని ఏమంటారు

ఎ) ద్విగు బి) బహుహ్రీహి సి) అవ్యయీ భావ డి) ద్వంద్వము

25. కింది వాటిలో షష్ఠీ తత్పురుషము కానిది ఏది?

ఎ) తండ్రి పాదములు బి) పరసతి సి) నెలతాల్పు డి) బ్రహ్మము ఖములు

26. 'కరకమలము' ఏ సమాసానికి ఉదాహరణ

ఎ) విశేషణ పూర్వపద కర్మధారయం బి) ఉపమాన ఉత్తర పద కర్మధారయం

సి) విశేషణ ఉత్తర పద కర్మధారయం డి) ఉపమాన పూర్వ పద కర్మధారయం

**27. కింది వాటిలో సంభావనా పూర్వపద కర్మధారయ సమాస పదం?**

ఎ) వైతరిణీనది బి) గోవర్ధనాద్రి సి) కాశికా పట్టణము డి) ఇవన్నీ

**28. కింది వాటిలో విశేషణ ఉత్తర పద కర్మధారయ సమాస పదం?**

ఎ) విద్యాధనం బి) కపోతవృద్ధము సి) వృద్ధకపోతము డి) ఇవన్నీ

**29. రెండు పదాలకన్నా ఎక్కువ పదాలు అర్థ ప్రధానము కలిగి ఉంటే అది**

ఎ) ద్వంద్వము బి) బహుపద ద్వంద్వము సి) అవ్యయీభావము డి) ఇవేవీకాదు

**30. సమాసం ఏర్పడే ముందు విభక్తి ప్రత్యయములతో కూడిన రూపమును ఏమంటారు?**

ఎ) సంధి బి) సమాసము సి) విగ్రహవాక్యం డి) ఇవన్నీ

**జవాబులు**

1) డి 2) బి 3) సి 4) ఎ 5) సి 6) ఎ 7) ఎ 8) బి 9) డి 10) బి 11) డి 12) బి 13) సి 14) ఎ 15) బి 16) సి 17) డి 18) ఎ 19) బి 20) సి 21) సి 22) ఎ 23) డి 24) డి 25) సి 26) సి 27) డి 28) బి 29) బి 30) సి

SAKSHI